గౌరవనీయ న్యాయమూర్తిశ్రీఎం.ఎస్. రామ చంద్రరావు
సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 1041/2020

బి. విజయ కుమార్, తండ్రి: పెంటయ్య
వయస్సు 62 సం,,లు, పింఛనుదారు,
ఇంటి నెం. 10-3-2/18, శ్రీపురి కాలనీ,
ఈస్ట్ మారేడ్ పల్లి,సికింద్రాబాదు – 26

....... పిటిషనరు

మరియు

1. డా,, శ్రీధర్ పులిపాటి, తండ్రి; డా,, పి. చంద్రశేఖర్,
వయస్సు 46 సం,,లు, వృత్తి: డాక్టరు,
నివాసం:ఇంటి నెం. 10-3-54/32/బి, రెండవ ఫ్లోర్,
రాధనంద్ నివాస్, వీధి నెం.4, ఈస్ట్ మారేడ్ పల్లి,
సికింద్రాబాద్-26 మరియు ఇతరులు

.........ప్రతివాదులు

తీర్పు తేది: 26-02-2021

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్రరావు

1. తీర్పును చూడ్డానికి ప్రాంతీయ విలేఖరులను : అవును/కాదు
అనుమతించ వచ్చునా ?

2. తీర్పు ప్రచురణ ప్రతికలకు తీర్పు ప్రతులు : అవును
ఇవ్వవచ్చునా ?

3. తీర్పు ప్రతిని న్యాయమూర్తి చూడ్డానికి : అవును/కాదు
కొరవచ్చునా ?

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామ చంద్రరావు
సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 1041/2020

బి. విజయ కుమార్, తండ్రి: పెంటయ్య
వయస్సు 62 సం,,లు, పింఛనుదారు,
ఇంటి నెం. 10-3-2/18, శ్రీపురి కాలనీ,
ఈస్ట్ మారేడ్ పల్లి, సికింద్రాబాదు – 26

....... పిటిషనరు

మరియు

1. డా,, శ్రీధర్ పులిపాటి, తండ్రి; డా,, పి. చంద్రశేఖర్,
వయస్సు 46 సం,,లు, వృత్తి: డాక్టరు,
నివాసం:ఇంటి నెం. 10-3-54/32/బి, రెండవ ఫ్లోర్,
రాధానంద్ నివాస్, వీధి నెం.4, ఈస్ట్ మారేడ్ పల్లి,
సికింద్రాబాద్-26 మరియు ఇతరులు

......... ప్రతివాదులు

| | | |
|---|---|---|
| పిటిషనర్ న్యాయవాది | : | శ్రీ సి.ఎం.ఆర్.వేలు |
| ప్రతివాదుల న్యాయవాది | : | శ్రీ ఎస్.ఎన్. వీరేందర్ సింగ్ |
| సూచించిన కేసులు | : | లేవు |

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామ చంద్రరావు
సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 1041/2020

తీర్పు:

మొదటి జూనియర్ సివిల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్, తేది. 21-08-2020న ఓ.ఎస్.నెం. 569/2019లోనిఐ.ఎ.నెం. 861/2019 నందు జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ రివిజన్ దాఖలైనది.

2. పిటిషనరు దావాలో మూడవ కక్షిదారుడు. సందర్శన నుండి లేక దావా షెడ్యూలు ఆస్తి శాంతియుత స్వాధీనము నుండి మరియు అనుభవములో కలుగచేసుకొనకుండునట్లు, నిరోధించు శాశ్వత ఇంజన్షన్ కోరుతూ మొదటి మరియు రెండవ ప్రతివాదులు మూడవ ప్రతివాదియైన, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ పై దావాను దాఖలు చేసినారు.

3. తేది. 10-11-2016లో మూడవ ప్రతివాది నుండి అనుమతించబడిన ప్లాను పొందిన పిమ్మట డిసెంబర్ 2016లో నిర్మాణం మొదలు పెట్టినట్లు మరియు వారికి తేది: 17-08-2019లో నివాస యోగ్యతా పత్రము ఇవ్వబడినట్లుగా, మొదటి, రెండవ ప్రతివాదుల, వాదన ఎటువంటి నిరోధము లేకుండా, దావా షెడ్యూలు ఆస్తిలో, మొదటి మరియు రెండవ ప్రతివాదులు అంతర్భాగపు పనులు, మరియు డిజైనింగ్ పనులు చేయించు చుండగా, జి.హెచ్.ఎం.సి., అధికారులు స్థల సందర్శన చేసి, పని నిలుపుదల చేసినారు, మరియు దావా షెడ్యూలు ఆస్తిపై, మొదటి రెండవ ప్రతివాదుల శాంతియుత స్వాధీనము మరియు అనుభవములో కలుగచేసుకొను ప్రయత్నము చేయుచున్నారు.

4. తాను మొదటి మరియు రెండవ ప్రతివాదుల యొక్క సమీప పొరుగు వాడినవి, మరియు జి.హెచ్.ఎం.సి. నుండి జి+3 ఫ్లోర్లకు అనుమతి పొందియుండి, వాస్తవమునకు వారు చట్టవిరుద్ధమైన/ అధీకృతము కాని 4వ ఫ్లోర్ నిర్మిస్తున్నారని, వాదించుచూ, ప్రస్తుత పిటిషనరు ఆర్డర్, రూల్-10, సి.పి.సి., క్రింద ఐ.ఎ.నెం. 861/2019 దాఖలు చేసినారు. ఆయన ప్రకారం,మొదటి మరియు రెండవ ప్రతివాదులు నివాస యోగ్యతా పత్రము, జి.హెచ్.ఎం.సి. జారీ చేసిన తరువాత 4వ ఫ్లోర్ నిర్మించారని, 4వ ఫ్లోర్ నిర్మాణానికి జి.హెచ్.ఎం.సి నుండి అనుమతి లేదని వాదన, ఆయన డబ్ల్యూ.పి.నెంబరు.21790/2019ను జి.హెచ్.ఎం.సి యొక్క చర్య తీసుకొన పోవుటను సవాలు చేస్తూ ఈ కోర్టులో వేసినట్లు మరియు తేది. 30-09-2019లో, కార్పోరేషన్ ను 4వ ఫ్లోర్ అక్రమ నిర్మాణముపై చర్య తీసుకొనవలెనని ఆజ్ఞాపిస్తూ అట్టి రిట్ పిటిషన్ కొట్టివేయబడినట్లు, కూడా పేర్కొనినారు. అంతర్భాగపు పనులు చేస్తునట్లుగా తప్పుగా పేర్కొనుచూ, వారు వాస్తవానికి 4వ ఫోరు నిర్మాణము చేయిస్తున్నట్లు, కూడా ఆయన పేర్కొనినారు మరియు, తాను పక్కింటి నివాసినాని, మరియు తన అనుభోగ హక్కుకు భంగము కల్గునని, స్థానికంగా ట్రాఫిక్ రద్దీ కూడా ఏర్పడునని, అందువలన దావాలో తనను కక్షిదారునిగా చేర్చుటకు అర్హత కల్గియున్నానని వాదన వినిపించినారు.

5. ఈ దరఖాస్తును వ్యతిరేకిస్తూ మొదటి మరియు రెండవ ప్రతివాదులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినారు. పిటిషనరు పక్కింటి నివాసి ఇనప్పటికీ దీర్ఘకాల వ్యాజ్యకారుడని, మొదటి మరియు రెండవ ప్రతివాదులను వేదించుటకే ఆయన ఈ పార్టీగా చేర్చుటకు ఈ పిటిషన్ దాఖలు చేసినదని, ప్రతివాదన చేసినారు. మొదటి మరియు రెండవ ప్రతివాదులకు చెందిన ఆస్తిలో, అతనికి హక్కు లేనందున దావాలో చేరుటకు పిటిషనరుకు అధికార స్థానము లేదని పేర్కొనినారు. అతను అవసరమైన లేక సరియైన పార్టీ గానీ కారని, వాదించారు పిటిషనరును దావాలోఎందుకు, చేర్చరాదో కౌంటర్ అఫిడవిట్ లో అనేక తీర్పులను ప్రస్తుతించినారు.

6. మొదటి మరియు రెండవ ప్రతివాదుల అభ్యంతరములను, స్వీకరించుచూ, తేది. 21-08-2020 ఉత్తర్వు ద్వారా క్రింది కోర్టు ఐ.ఏ.నెం.861/2019ను కొట్టివేసినది. దవాలోని వివాద పరిష్కారమునకు పిటిషనరు అవసరమైన లేక సరియైన పార్టీకారని మరియు ప్రస్తుత కేసులోని వాస్తవములను, పిటిషనరు సూచించిన తీర్పులు అన్వయించవని, పేర్కొనినది. అసలు దావాలోనే పరిధి పరిమితమైనదని, ఒక పక్కింటి నివాసికి దావాలో చేరు హక్కు లేదని, మరియు మొదటి మరియు రెండవ ప్రతివాదులు వాదులని, వారి దావాకు వారు యజమానులని వారి దావాకు వారే కర్తలని, మరియు అది అసలు దావా ప్రక్రియను విస్తృత పర్చునని కూడా పేర్కొనబడినది.

7. దానిని ఎదుర్కొనుచూ, ప్రస్తుత రివిజన్ దాఖలైనది

8. శ్రీ సి.ఎం.ఆర్. వేలు, పిటిషనర్ యొక్క గౌరవ న్యాయవాది, పిటిషనర్ యొక్క,చేరికకు వేసిన పిటిషను కొట్టి వేస్తూ, క్రింది కోర్టు తప్పు చేసినదని పక్కింటి నివాసియై యున్న పిటిషనరు, తన అనుభోగ హక్కు భంగముపై ఎల్లప్పుడు ఫిర్యాదు చేయవచ్చునని, తాను భాధితుడైనకక్షిదారుడనని, దావాలో చేరుటకు హక్కుదారుడనని వాదించినారు. సుప్రీం కోర్టు యొక్క ఎన్. అనంతరెడ్డి మరియు అన్నుకత్తురియా మరియు సన్స్ మరియు ఇతరులు (సివిల్ అప్పీలు నెం. 10779-10780/2013) తీర్పుపై ఆయన ఆధారపడినారు.

9. మొదటి మరియు రెండవ ప్రతివాదుల, గౌరవ న్యాయవాది శ్రీ ఎస్.ఎన్.వీరేందర్ సింగ్, పై వాదనలను ఖండించినారు, మరియు నేను జారీ చేసిన తేది. 22-06-2015 సి.ఆర్.పి. నెంబర్లు. 1208 మరియు 1209 మరియు 1210/2009,లోని ఉత్తర్వులపై ఆధారపడినారు.

10. ఇరు పక్షముల వాదనలను గమనించినాను.

11. పిటిషనరు, మొదటి మరియు రెండవ ప్రతి వాదుల పొరుగు నివాసియనుటను, ప్రతివాదులు, 1 మరియు 2లు వివాద పర్చుట లేదు.

12. కానీ, అతను దీర్ఘకాల వ్యాజ్యకారుడని ఆరోపించబడినది,మరియు అతను వ్యక్తిగత ప్రతీకారము వలననే పార్టీగా చేరు పిటిషను దాఖలు చేసి యున్నాడు.

13. మూడవ ప్రతివాదిపై, రెండవ మరియు మూడవ ప్రతివాదుల దావాలో, పిటిషనరు అవసరమైన పార్టీయా అను ప్రశ్న మాత్రమే పరిగణించ వలసియున్నది.

14. నిస్సందేహముగా, తేది. 22-06-2015లో సి.ఆర్.పి. నంబర్లు. 1208 మరియు 1209 మరియు1210/2009లో నేను ఇచ్చిన ఉత్తర్వులో కూడా, అవే పరిస్థితులు, ఇటువంటి దావాలో, బాధితుడైన పక్కింటి నివాసిని,చేర్చుకోవలసిన అవసరం లేదు, మరియు అతను ఆ విధంగా సలహా పొందినట్లయితే, అతను విడిగా దావా వేసుకోవాలి అని అభిప్రాయం వ్యక్త పర్చినాను.

15. కానీ సుప్రీం కోర్టు యొక్క ఎన్. అనంతరెడ్డి కేసు తీర్పు (పైన చెప్పబడిన) ఆ సమయంలో నా దృష్టికి తేబడలేదు. ఆ తీర్పులో కూడా, ప్రస్తుత కేసులో వంటిదే పరిస్థితి ఎదురైనది, జి.హెచ్.ఎం.సి మరియు అసిస్టెంట్ సిటీ ప్లానరులకు వ్యతిరేకంగాశ్వాశత ఇంజన్షన్ మరియు ప్రకటన కోరుతూ దావా వేసినారు. ఆ కేసులో మొదటి ప్రతివాది-వాది, జి.హెచ్.ఎం.సి చట్టము, 1955, సెక్షన్ 452 క్రింద, తేది. 23-12-2009లో జారీ చేసిన నోటీసు న్యాయ విరుద్ధమని, మరియు చట్టప్రకారము చెల్లదని మరియు వాదిచేపట్టిన నిర్మాణములో కార్పోరేషన్ అధికారులకు కలుగచేసుకొను హక్కు లేదని, ప్రకటించ కోరినారు.

వాది యొక్క పక్కింటి నివాసి మరియుఅప్పీలు దారుడు దావాలో చేరుటకు మరియు మధ్యంతర ఉత్తర్వు కొరకు దరఖాస్తు దాఖలు చేసినారు.

అతను ఆస్తిలో హక్కు,టైటిల్, ఆసక్తి గాని కోరలేదు, ఏమైనప్పటికి, వాది కనుక నిర్మాణం మొదలు పెట్టి పూర్తి చేసినట్లయితే,గాలి వెలుతురు పట్ల తనకు గల హక్కు ఉల్లంఘన జరుగగలదని, అందువలన, ఆ దావాలో తాను సరియైన కక్షిదారుడినేనని పేర్కొనినారు.

క్రింది కోర్టు ఆ ధరఖాస్తును స్వీకరించినది, అట్టి ఉత్తర్వును హైకోర్టు ధృవపర్చినది,ఆ తరువాత, వాది-మొదటి ప్రతివాది, ఆ ఉత్తర్వుపై పునర్విచారణ కోరినారు, మరియు హైకోర్టు, అట్టి పునర్విచారణ పిటిషన్ ను స్వీకరించినది, మరియు తాజాగా, దావా చేరిక పిటిషన్ పరిశీలనకు ఆదేశించినది.

తేది.08-06-2011 వారు జారీ చేసిన ఉత్తర్వులోని యోగ్యతలను పరిశీలించి, హైకోర్టు తన పునర్విచారణ అధికార పరిధిని అతిక్రమించినదని. పునర్విచారణ అధికార పరిధి చాలా పరిమితమని, అట్లు చేసేనందుకు హైకోర్టును, సుప్రీం కోర్టు తప్పుపట్టినది. దావాలో ప్రతిపాదిత- పార్టీకి విరుద్ధముగా ఎటువంటి పరిహారము కొరనప్పటికీ, మూడవ పార్టీని దావాలో చేర్చుట వలన దావాలోని వివాదమును అందరి సమక్షములో

పరిష్కారము జరుగుటే, సి.పి.సి.నందలి ఆర్డర్-1, రూల్ 10 (2) యొక్క లక్ష్యము మరియు బహుళ న్యాయ వ్యవహారములను నివారించ వచ్చునని, హైకోర్టు తన, తేది. 08-06-2011 గత ఉత్తర్వు పరిశీలించినది,వాటిని,ఆమోదించినది. తేది: 08-06-2011 నాటి తొలి ఉత్తర్వులో హైకోర్టు యొక్క పరిశీలనను ఆమోదించినది. సెట్బేక్స్, సెల్లార్ వంటివి,విడిచి పెట్టకుండా కనుక వాది బిల్డింగ్ ప్లాన్ ను అతిక్రమించి నట్లయితే, పక్కింటి నివాసులకు నిజంగానే, అది అసౌలభ్యాన్ని కలుగచేయును, మరియు ప్రతిపాదిత పార్టీ, పక్కింటినివా ఒక్కడై ఉండగా, తన ప్రయోజనము కాపాడుకొనుటకు, తనకు ప్రత్యక్ష హక్కు కల్గి ఉన్నందున, ఎటువంటి పరిహారము అతినిపై కోర నందున, అట్టి దావాలో అవసరమైన మరియు సరియైన కక్షిదారుడే, మరియు దావాలో చేర్చబడుటకు హక్కుదారుడే, అని పేర్కొనబడినది.

16. ప్రస్తుత కేసులో అటువంటి పరిస్థితే ఉన్నందున, మరియు, సుప్రీం కోర్టు యొక్క తీర్పునకుబద్ధుడినైనందున, తన వాదనకు సంబంధించి, దావాలో అతినిని రెండవ ప్రతివాదిగా చేర్చవల్సినదేనను, అభిప్రాయములో ఉన్నాను.

17. ఆ కారణముగా, సివిల్ రివిజన్ పిటిషను అనుకూలముగా తీర్మానించబడినది, ఓ.ఎస్.నెం.569/2019లోని ఐ.ఏ.నెం. 861/2019 నందలి, తేది. 21-08-2020 నాటి మొదటి జూనియర్ సివిల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, సికింద్రబాద్ జారీ చేసిన ఉత్తర్వు తొలగించబడినది మరియు సదరు ఐ.ఎ స్వీకరించబడినది మరియు దావాలో, పిటిషనరు, రెండవ ప్రతివాదిగా చేర్చబడినాడు, వ్రాతపూర్వక స్టేట్ మెంట్ దాఖలు చేయుటకు, క్రింది కోర్టు పిటిషనరుకు అవకాశము ఇవ్వవలెను, వాదాంశములను కూర్చవలెను మరియుపిమ్మట చట్ట ప్రకారము దావాను పరిష్కరించవలెను, ఖర్చులు లేవు.

19. పెండింగులో ఉన్న పిటిషన్లు ఏమైనా ఉన్నట్లుయితే అవి కూడా ముగించబడినవి.

________________________

ఎం.ఎస్. రామచంద్ర రావు, జె

ఫిబ్రవరి 26,2021

గమనిక: ఎల్.ఆర్. కాపీ గుర్తించవలెను